షార్ట్ సర్క్యూట్‌తో వ్యాన్ దగ్ధం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామ శివారు డిస్కవరీ ఫ్యాక్టరీ సర్వీసింగ్ సెంటర్ వద్ద కేబిన్‌లో షార్ట్ సర్క్యూట్ వ్యాన్ దగ్ధమైంది. వెంటనే స్థానికులు, సర్వీసింగ్ సిబ్బంది అప్రమత్తమై మంటలను ఆర్పేశారు. సమాచారం అందుకున్న కొవ్వూరు అగ్నిమాపక అధికారి ఎవిఎస్ఎన్.వేణు తన సిబ్బంది మంటలను పూర్తిగా ఆర్పేశారు. లారీ చాగల్లుకు చెందిన తోట శ్రీనివాస్‌దిగా గుర్తించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని తెలిపారు.

ఆయాల వేతన వెతలు

- 10 నెలలుగా బకాయిలు
- మున్సిపల్ శాఖ చెల్లించాలని ఈ నెల 6న జిఒ 21 విడుదల
- బకాయిలతో సంబంధం లేదంటున్న మున్సిపల్ శాఖ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

మున్సిపల్స్ స్కూల్స్ ఆయాల వేతన వెతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 10 నెలలుగా బకాయిలు ఉండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, క్షేత్రస్థాయి కార్మికులకు కొత్త చిక్కు తెచ్చిపెట్టింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాలు అమలు చేస్తున్న విషయం విధితమే. దీనిలో భాగంగా మున్సిపల్ పాఠశాలలను విద్యాశాఖలో గతేడాది ఏప్రిల్‌లో విలీనం చేసింది. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరాలు చెప్పినప్పటికీ విద్యా వ్యవస్థను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తున్నామంటూ సమాధానం ఇచ్చింది. ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని సర్దుబాటు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. అయితే మార్చి వరకూ మున్సిపల్ శాఖ వేతనాలు చెల్లించి చేతులు దులుపుకుంది. అయితే అప్పటి నుంచి విద్యాశాఖ వేతనాలు చెల్లించడంలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయాలు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టిన ఫలితంగా ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చింది. ఈ నెల 6వ తేదీన జివో నెం.21 విడుదల చేసింది. మున్సిపల్ శాఖ చెల్లించాలని ఆదేశించింది.

బకాయిలపై స్పష్టత కరువు

గడిచిన 10 నెలల బకాయిలపై స్పష్టత కరువైంది. జీవో విడులైన నేపథ్యంలో ఇప్పటి నుంచి వేతనాల బాధ్యత తమదేనని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. బకాయిలపై తమకు సంబంధం లేదని తేల్చిచెబుతున్నారు. రాజమహేంద్రవరంలో 64 మంది, కొవ్వూరు, నిడదవోలు మున్సిపాల్ స్కూల్స్‌లో ఐదుగురు చొప్పున మొత్తం 74మంది ఆయాలు పనిచేస్తున్నారు. స్కూల్ ఆయాలుగా విధులు నిర్వహించే వారిలో అత్యధిక మంది నాలుగు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న వారున్నారు. ప్రభుత్వం ఇప్పటికీ వారికి రూ.4వేలు మాత్రమే వేతనంగా చెల్లిస్తోంది. తమకు కనీస వేతనం అమలు చేయటతో పాటు పర్మినెంటు కార్మికులుగా గుర్తించాలని ఆయాలు కోరుతున్నారు.

పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర

మున్సిపల్ స్కూల్స్‌లలో పనిచేస్తున్న ఆయాలు అత్యధిక మంది దళితులు, గిరిజనులు, వెనకబడిన తరగుతలకు చెందిన వారున్నారు. దశాబ్దాల కాలంగా పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో చిన్నపిల్లల అవసరాలను తీర్చుతూ పర్యవేక్షిస్తున్నారు. తరగతి గదులను శుభ్రం చేయటం, మొక్కల సంరక్షణ తదితర బాధ్యతలు నిర్వరిస్తున్నారు. 1985లో కేవలం నెలకు రూ.5 చొప్పున విధులలోకి చేరిఇప్పటికీ పనిచేస్తున్నావారున్నారు. అటువంటి వారిని ప్రభుత్వం విస్మరించటం పలు విమర్శలకు దారి తీస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రభుత్వ పాఠశాలల్లో వాచ్‌మెన్‌లు, ఆయాల నియామకం కూడా చేపట్టడం ఉద్యోగ భద్రతపై నీలి నీడలు కమ్ముతున్నాయి.

తక్షణమే బకాయిలు విడుదల చేయాలి

స్కూల్ ఆయాల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి. గడిచిన పది నెలలుగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిఒ విడుదలైన నేపథ్యంలో ఈ నెల నుంచే వేతనాలు ఇస్తామని మున్సిపల్ అధికారులు సమాధానం ఇవ్వడం సరైంది కాదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలి. ఆయాలకు కనీస వేతనం అమలు చేయాలి. అందరిన ఫుల్‌టైం కార్మికులుగా పరిగణలోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలి.

- బి.రాజులోవ, సిఐటియు జిల్లా కార్యదర్శి

ఉద్యోగ భద్రత కల్పించాలి

జిల్లాలో 74 మంది ఆయాల భవిష్యత్తు ప్రశ్నార్థకం మారింది. ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించేలా నిర్ణయం తీసుకోవాలి. పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలి. కార్మికులు ఫుల్ టైం పనిచేస్తున్నా పార్ట్‌టైం కార్మికులుగానే వేతనాలు చెల్లించారు. కంటింజెంట్ కార్మికులు (ఆయా)లను ఫుల్ టైం కార్మికులుగా గుర్తించాలి. కనీస వేతనం రూ.12,000 చొప్పున వేతనాలు చెల్లించాలి.

- వై.ఝాన్సీ, మున్సిపల్ స్కూల్ ఆయాల సంఘం జిల్లా అధక్షులు

యూనియన్ నాయకులతో రమణ

విద్యుత్ ప్రయివేటీకరణను అడ్డుకుందాం

ఎపిఇఇయు జిల్లా అధ్యక్షుడు రమణ పిలుపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యుత్ ప్రయివేటీకరణను ఐక్యంగా అడ్డుకుందామని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జిల్లా అధ్యక్షులు ఎం.వి.రమణ పిలుపునిచ్చారు.యూనియన్ 74వ వార్షికోత్సవం రాజమహేంద్రవరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసుకుంటూ ప్రయివేటీకరణ దిశగా ముందుకు సాగుతుందన్నారు. దేశ ప్రజలను సున్నితమైన అంశాలతో ప్రభావితం చేస్తూ మోసం చేస్తుందన్నారు. దేశ ప్రజల జీవన స్థితిగతులను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేస్తుందన్నారు. రైతుల నల్ల చట్టాలపై ఎంతో ధైర్యసహసాలతో ఢిల్లీ నడిబొడ్డున వంద రోజుల పాటు రైతులు పోరాడారన్నారు. దీంతో ఆ చట్టాలు వెనక్కు మళ్లాయన్నారు. విద్యుత్ అమెండెమెంట్ యాక్ట్ విషయంలోనూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. విద్యుత్ రంగ పరిరక్షణ కోసం అన్ని సంఘాలు కలిసి మరిన్ని ఉద్యమాలు చేయాల్సి ఉంటుందన్నారు. అవసరమైతే మరో స్వాతంత్ర్య సంగ్రామం తరహాలో పోరాటిని ఉద్యోగులు సిద్ధంగా ఉండాలన్నారు. దీనిపై అవగాహన కల్పించి చైతన్యవంతం చేసే బాధ్యత ఉద్యోగులు, కార్మికులు, సంఘాలు, అసోసియేషన్లు తీసుకోవాలన్నారు. లేకుంటే ఉద్యోగుల భవిష్యత్తు భయానకంగా మారుతుందని హెచ్చరించారు. ఐక్యంగా లేకుంటే విద్యుత్‌రంగంక కూడా అంబానీ, అదానీల వంటి కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిపోతుందన్నారు. విద్యుత్ రంగాన్ని కాపాడుకునేందుకు ఈ సదస్సులో మనమంతా ప్రతిన బూనాలని రమణ పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా విచ్చేసిన మద్దేరి శ్రీనివాసు మాట్లాడుతూ 1104 యూనియన్ మంచి కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. కెటి.కిషోర్‌బాబు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంలో పూర్తిస్థాయిలో సహకరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. విద్యుత్ సవరణ బిల్లు విషయంలో ప్రజలను చైతన్య పరిచే బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యుత్ ఉద్యోగుల సంబంధించి రీజనల్ సెక్రెటరీ వివిఎస్.నాగేశ్వరరావు చెప్పిన ప్రధాన సమస్యలు ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి యూనియన్ డివిజన్ అధ్యక్షులు జల్లి నరేష్ అధ్యక్షత వహించారు. గౌరవ అతిథిలుగా ఎపిఇపిడిసిఎల్ రాజమహేంద్రవరం సిటీ ఇఇ నక్కపల్లి శామ్యూల్, రాజమహేంద్రవరం రూరల్ ఇఇ దాట్ల శ్రీధర్‌వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు సేవాకార్యక్రమాలను నిర్వహించారు. వికలాంగుడైన విద్యుత్ అవుట్‌సోర్సింగ్ కార్మికుడు పి.అశోక్‌కు చేతికర్రలు అందించారు. ఉత్తమ పురస్కారాలు అందుకున్న యూనియన్ కార్మికులను సత్కరించారు. 90 సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గౌతమి జీవ కారుణ్య సంఘంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. మానవీయ ఐక్య సేవా వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. డివిజన్ ఉపాధ్యక్షులు జివిఎన్.సతీష్, సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. ప్రస్తుతమున్న మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్‌కు అదనంగా మరో ట్యాంక్ నిర్మాణానికి అవసరమయ్యే వ్యయ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధఙకారులను ఆదేశించారు. స్వచ్ఛత మనందరి బాధ్యత.. గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన గ్రామంలోని ఎర్రకొండ ప్రాంతంలో అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. మెరుగైన శానిటేషన్, తాగునీరు సమస్యల పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓవర్ హెడ్ ట్యాంకు మరమ్మతులకు రు.40 లక్షలు అవసరమవుతాయని, ఆమేరకు నిధులు మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. నిధులు విడుదలకాగానే పనులను ప్రారంభిస్తారన్నారు. ఎర్రకొండ ప్రాంతంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. శుభ్రతను పాటించటం వలన ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని మంత్రి అన్నారు. గ్రామంలోని శానిటేషన్ పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం గ్రామంలో మట్టికుండలు తయారుచేసి విక్రయిస్తున్న మహిళతో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ఆరాతీశారు. ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ టి.శ్రీనివాస్‌బాబు, జెఇ బి. శ్రీనివాస్, ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మహ్మద్ కరీంబాషా, స్థానిక నాయకులు బొడ్డేటి శివాజీ, బోడపాటి కుమార్, జి.సత్తిబాబు తదితరులున్నారు.



ఎర్రకొండపై పర్యటిస్తున్న మంత్రి వేణు

మాట్లాడుతున్న వెంకటరమణచౌదరి

పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉంటా : బొడ్డు

ప్రజాశక్తి - సీతానగరం

పార్టీ ఆదేశాలకు కట్టుబడి పనిచేస్తానని టిడిపి రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణచౌదరి అన్నారు. సోమవారం ముఖ్య నాయకులు, కార్యకర్తల నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజానగరం నియోజకవర్గంలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిపై నెలకొన్న పరిస్థితులను అందరూ గమనించాలన్నారు. టిడిపి నుంచి ఎటువంటి సమాచారం లేదని స్పష్టం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజానగరం నుంచి జనసేన పోటీ చేస్తుంది అని ప్రకటించారన్నారు. దానిపై టిడిపి అధినేత నుంచి సమాచారం లేదన్నారు. రానున్న రోజుల్లో ప్రకటన చేసేవరకు టిడిపి కేడర్ క్రమశిక్షణతో ఉండాలని కోరారు. రాజానగరం టిక్కెట్ విషయంలో నిర్ణయాన్ని పూర్తిగా అధినాయకుడికే వదిలేస్తున్నామని తెలిపారు. పార్టీకి నష్టం కలిగే పని ఎట్టి పరిస్థితుల్లోనూ చేయబోను అని స్పష్ట ంచేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావడమే తన అజెండా అన్నారు. దీనికి పార్టీ కార్యకర్తలు, నాయకులు సహకరించలన్నారు. నియోజకవర్గంలో వైసిపి, జనసేన పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాల టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి -దేవరపల్లి

ఈ నెల 16న జరిగే గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్ పిలుపునిచ్చారు. సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం మల్లెపూడి వెంకటలక్ష్మి అధ్యక్షతన సోమవారం దేవరపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె జరుగుతుందని తెలిపారు. కార్మిక రైతు సంఘాలు ఇచ్చిన ఈ పిలుపులో కార్మికులు రైతులందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కార్మిక చట్టాలను కుదిస్తూ నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం కార్మిక వ్యతిరేక చర్యని అన్నారు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు రవాణా రంగంలో తీసుకొచ్చిన చట్టాల వల్ల కార్మికుల భద్రత అయోమయంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 16న జరిగే ర్యాలీ, సభలో పెద్ద ఎత్తున కార్మికులు రైతాంగం పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు టిపి.లక్ష్మి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అయినపర్తి శ్రీనివాసరావు, గ్యాస్ యూనియన్ నాయకులు వేల్పూరు దుర్గారావు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు తొర్లపాటి ఇందిర, స్కూల్ స్వీపర్స్ యూనియన్ గుంటూరు వరలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులు ఎం.రాజకుమారి, లారీ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు ఎం.రాంబాబు, శ్రీనివాసు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున సిఐటియు నాయకులు భగత్

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం దేవరపల్లిలో ఉండవల్లి కృష్ణారావు ఇంటి వద్ద ఐఎఫ్‌టియు నాయకులు సిహెచ్.రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లడారు. పంటలకు మద్దతు ధర కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ బంద్ జరుగుతుందన్నారు. దీన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఆచంట సత్యనారాయణ, సిఐటియు నాయకులు ఎస్.భగత్, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు ఎస్‌కె.మస్తాన్ ఎఐఎఫ్‌టియు నాయకులు టి.పెంటయ్య రైతు సంఘం నాయకులు ఉండవల్లి కృష్ణారావు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కె.రత్నాజీ, ఐఎఫ్‌టియు నాయకలు కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మిక చట్టాల రద్దును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చా పిలుపుమేరకు 16న జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ పిలుపునిచ్చారు. దుద్దుకూరులో బంద్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మరాజు రవి రమణ చిన్న శంకర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

ఎపి పవర్ టోర్నీ విజేతగా 'రాజమహేంద్రవరం'

ప్రజాశక్తి-కడియం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ సెక్టార్లోని ఎపి ట్రాన్స్‌కో, ఎపి జెన్‌కో, ఎపిఇపిడిసిఎల్, ఎపిఎస్‌పిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్ చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగులు మధ్య ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి నెల్లూరులో జరిగిన క్రికెట్ టోర్నీ విజేతగా రాజమహేంద్రవరం ఆపరేషన్ సర్కిల్ టీమ్ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో 32 జట్లు తలపడ్డాయి. ఫైనల్స్‌లో విజయవాడ థర్మల్ పవర్ టీంపై రాజమహేంద్రవరం ఆపరేషన్ సర్కిల్ టీం విజయం సాధించి విజేతకగా నిలిచింది. మూడో సారి ఇంటర్ సర్కిల్ విజేతగా నిలిచింది. రాజమహేంద్రవరం క్రికెట్ బృందానికి కెప్టెన్‌గా సర్కిల్ ఆపరేషన్ ఎస్ఇ టివిఎస్ఎన్.మూర్తి వ్యవహరించారు. ఈ టోర్నమెంట్‌లో కడియం మండలం దుళ్లకు చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి అడబాల రామకృష్ణ బెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. అడబాల మాట్లాడుతూ ఎస్ఇ మూర్తి, డిఇ దాట్ల శ్రీధర్‌వర్మ, ఎడిఇ సన్యాసిరావు, వైస్ కెప్టెన్ వాసు, టీం సభ్యులు ప్రోత్సాహంతో ఈ విజయం సాధించినట్లు అడబాల తెలిపారు.

ట్రోఫీతో రాజమండ్రి జట్టు

నోటిఫికేషన్ కాపీలను దహనం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

డిఎస్‌సి నోటిఫికేషన్ కాపీలు దహనం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

అప్రెంటీస్ వ్యవస్థను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్‌సి నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ నోటిఫికేషన్ కాపీలను సోమవారం ఉండ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ నాయకులు దహనం చేశారు. అప్రెంటిస్ వ్యవస్థ పునరుద్ధరణకు నిరసనగా, ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తూ కాపీలను దహనం చేసినట్టు యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బీ.రామారావు, జిల్లా సహాధ్యక్షులు ఐ.రాంబాబు, ఉపాధ్యాయులు ఉదయ్ భాస్కర్, ఆళ్ల సుబ్బారావు, పద్మావతి, మాధవి, వల్లీ, సీతారత్నం, నాన్ టీచింగ్ స్టాఫ్ విమల, నాగ సుందరి, తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా అర్జీల పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్పందనలో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో డిఆర్ఒ జి.నరసింహులు, టూరిజం ఈడి వి.స్వామినాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సువర్ణలతో పాల్గొని ఆమె అర్జీలు స్వీకరించారు. 162 అర్జీలను స్వీకరించామన్నారు. వాటిలో ఆన్ లైన్‌లో 143 , ఆఫ్ లైన్‌లో 19 అర్జీలను స్వీకరించామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కార వేధిక స్పందన, జెకెసిలో అర్జీలపై దృష్టి పెట్టాలన్నారు. ఏ ఒక్క అర్జీ రీ-ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే పిఒ, ఎపిఒ, సహాయ సిబ్బంది వివరాలను ఆన్ లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను నిర్ణీత గడవు లోగా పూర్తి చేయాలన్నారు ఈ బాధ్యత సంబంధిత డిడిఒలు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఏ ఒక్కరికీ మినహాయింపు లేదన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే పోలింగ్ అధికారులకి, సిబ్బందికి త్వరలో పోలింగ్ ప్రక్రియపై వర్క్‌షాపు నిర్వహిస్తామన్నారు. ఈ పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామి నాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎంఎం.భానుప్రకాష్‌రెడ్డి, పి.సువర్ణ, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఒ డాక్టర్ ఎం.సనత్ కుమారి, సిపిఒ ఎల్.అప్పలకొండ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

'సారు' చిత్ర.. విచిత్రాల ముందు తమరు చేసే విచిత్రాలే ఆనదం లేదయ్యా..!!

జగన్ పాలనకు చరమగీతం పాడాలి

మాజీ మంత్రి జవహర్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి

ప్రజాశక్తి - గోపాలపురం

జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని మాజీ మంత్రి జవహర్, టిడిపి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు పిలుపునిచ్చారు. గోపాలపురంలో టిడిపి కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపిలో 400 మంది చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడారు. ఓట్లు వేయకుంటే పథకాలు, ఇళ్ల స్థలాలు నిలిపేస్తామంటూ అధికార పార్టీ నాయకులు ప్రజలను భయపెడుతున్నారన్నారు. ఇసుక, మద్యం, మైనింగ్‌లో రూ.లక్షల కోట్లను దోచుకున్నారన్నారు. ప్రశ్నించినవారిపై దాడులు చేస్తున్నారని, అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు దిగుతున్నారన్నారు. ఈ రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు. 2009లో గోపాలపురం నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచి కొవ్వూరుకు వెళ్లిపోయిన మంత్రి, మళ్లీ గోపాలపురం నుంచి పోటీకి సిద్ధమయ్యారన్నారు. హోం మంత్రిగా ఉన్నప్పటికీ అధికారాన్ని తాడేపల్లి ప్యాలెస్‌కు అప్పగించి ఫోన్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఉద్యోగాలు చేసే అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఎన్నికలకు 60 రోజులు మాత్రమే ఉన్నాయని, నాయకులు, కార్యకర్తలు కలిసి టిడిపి గెలుపుకోసం పనిచేయాలన్నారు. వైసిపి ఓటమి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, నాయకులు పిన్నమనేని నాగేంద్ర, పరిమి జగదీష్, ఈలి శరత్ బాబు, వడ్లమూడి రమేష్, యంత్రప్రగడ మంగారావు, ఇల్లూరి రాంబాబు, కొర్లపాటి రాము, జేష్ఠ శ్రీనివాస్, కాట్రగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి తీర్థం పుచ్చుకున్నవారితో మద్దిపాటి తదితరులు

దంత వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం దేవీచౌక్ సెంటర్‌లో సూదర్తి డెంటల్ క్లినిక్ పేరుతో ఏర్పాటు చేసిన దంత వైద్యశాల సోమవారం వైసిపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, వైసిపి సీనియర్ నాయకులు సుంకర వెంకటరమణ, వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాదు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దంత వైద్యశాల డాక్టర్ మిద్దె బాలకోటేశ్వర్, డాక్టర్ మిద్దె ప్రజ్ఞ ఫణి భార్గవి దంపతులు ఏర్పాటు చేశారన్నారు. ఏజెన్సీలోని ప్రజలు, గోకవరం మండల ప్రజలకు ఆధునిక వైద్య పరికరాలతో దంత సమస్య పరిష్కారానికి ఆసుపత్రి అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోలేటి రాంప్రసాద్, నారాలశెట్టి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

దంతవైద్యశాలను ప్రారంభిస్తున్న నాయకులు

అవార్డును అందుకుంటున్న సువర్ణవేణి

సువర్ణవేణికి 'విద్యారత్న' అవార్డు

ప్రజాశక్తి - కడియం

కడియం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న డాక్టర్ బూసి సువర్ణవేణి విద్యారత్న నేషనల్ అవార్డును అందుకున్నారు. 11న తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైట్స్ 7వ కాన్ఫరెన్స్‌లో ఆమె ఈ అవార్డును అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. సువర్ణవేణి విద్యాబోధనతో పాటూ పలు సేవకార్యాక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనికి గుర్తింపుగా పురస్కారం అందించినట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా హెచ్ఎం టి.సత్యనారాయణ, సహచర ఉపాధ్యాయులు, సిబ్బంది సువర్ణ వేణిని అభినందించారు.

ఉద్యోగోన్నతులపై కలెక్టర్‌కు కృతజ్ఞత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఉద్యోగోన్నతులు కల్పించడంపట్ల సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ మాధవీలతను విఆర్‌ఒ సంఘాల ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతులు పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. కీలకమైన ఎన్నికల సమయంలో ఉద్యోగోన్నతులు పొందిన ఉద్యోగులు మరింత నిబద్ధతతో విధులను నిర్వహించాలన్నారు. జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో విఆర్‌ఒల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వాడ్రేవు ప్రసన్నలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అప్పలనాయుడు, జిల్లా అధ్యక్షులు కూచుమంచి సూర్యనారాయణ, రాజమండ్రి డివిజన్ అధ్యక్షులు రమేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు మాట్లాడుతూ 21 మంది విఆర్‌ఒలకు సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతలి కల్పించారన్నారు. ఐదుగురిని తూర్పుగోదావరి జిల్లాకు కేటాయించారన్నారు. తమకు మండలాలు కేటాయిస్తూ పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ప్రమోషన్ల కల్పన పట్ల ముఖ్యమంత్రికి, రెవెన్యూ మంత్రికి, సిసిఎల్‌ఎ, రెవెన్యూ ఇతర ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లుగో ఉద్యోగోన్నతులు పొందిన అబ్దుల్ నజీమ్, రవిచంద్ర, రవీంద్ర, సీతారామరాజు, మురళీకృష్ణ, రాజమండ్రి డివిజన్ జాయింట్ సెక్రెటరీ వెంకట్, అమర్‌నాథ్, బాలాజీ, శ్రీనివాసు, సుబ్బారావు, దుర్గారెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న విఆర్‌ఒల సంఘం నాయకులు

బెస్ట్ బౌలర్ అవార్డు అందుకుంటున్న రామకృష్ణ

క్రికెట్‌లో రామకృష్ణ ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

ఎపి స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి విద్యుత్ సిబ్బంది క్రికెట్ టోర్నమెంట్‌లో రాజమండ్రి సర్కిల్ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించింది. టోర్నమెంట్లో మండలంలోని చెముడులంక నివాసి కడియం మండలం దుళ్ల లైన్‌మేన్ అడబాల రామకృష్ణ బౌలింగ్‌లో ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచి బెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. డిఇ దాట్ల శ్రీధర్ వర్మ, ఎడిఇ సన్యాసిరావు, వైస్ కెప్టెన్ వాసు, తోటి ప్లేయర్స్ ప్రోత్సాహం వల్ల ఈ విజయం సాధ్యమైందని రామకృష్ణ అన్నారు.

ఫుడ్ పాయిజన్‌పై దర్యాప్తు చేయాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై సమగ్ర దర్యాప్తు చేయాలని, విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రిన్సిపల్ ఎన్‌వి.నాగేశ్వరరావును సస్పెండ్ చేయాలని పిడిఎస్‌యు నాయకులు బి.సిద్ధూ డిమాండ్ చేశారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను సోమవారం వారు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం పెట్టిన చికెన్ బిర్యానీ కలుషితమయిందని, ఆ రాత్రి 52 మంది విరోచనాలు, వాంతులుతో అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.భీమా శంకర్, చింతా రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - చాగల్లు

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు అందిందని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. చాగల్లుకు చెందిన మాస మేరీ(30), కుమారుడు నవనీత్‌కుమార్ ఆదివారం నుంచి కనిపించట్లేదని మేరీ భర్త మాస వెంకటేశ్వర్లు సోమవారం ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

రైల్వేట్రాక్‌పై గుర్తు తెలీని మృతదేహం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని గూడపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని రైల్వే పోలీసులు సోమవారం గుర్తించారు. ట్రాక్ మాన్ బి.గంగాధర్ ఇచ్చిన సమాచారంతో రైల్వే ఎస్ఎస్‌పి అనంతలక్ష్మి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ బి.లోవరాజు సంఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. మృతుడు నలుపు రంగు షార్టు ధరించి ఉన్నాడని, సుమారు 40 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు మృతుని బంధువులు ఉంటే సామర్లకోట రైల్వే పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మహిళను మోసగించిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - చాగల్లు

మహిళను మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. చాగల్లు మండలం నేలటూరుకు చెందిన తొర్ల పాటి సోని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. చాగల్లుకు చెందిన చింతపల్లి వెంకటేశ్వరరావు తనను ప్రేమపేరుతో వంచించాడన్నారు. శారీరకంగా లోబర్చుకుని ఇప్పుడు పెళ్లికి నిరాకరిస్తున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

మెడల్స్ అందుకుంటున్న విజేతలు

కరాటేలో సిద్ధార్థ స్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఆలమూరు సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు పలు విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కోచ్ టి.వెంకటలక్ష్మి తెలిపారు. వైట్ బెల్ట్ ఎ విభాగంలో గెద్దాడ జాయ్ కిరణ్ గోల్డ్ మెడల్, బి విభాగంలో నాగ వెంకట అఖిల్ సిల్వర్ మెడల్, జూనియర్స్ బాలికల విభాగంలో కట్టా అనుశ్రీ కార్తీక్ గోల్డ్ మెడల్ సాధించాడు. సీనియర్స్ గ్రీన్ బెల్ట్ ఏ విభాగంలో జి.వీరబాబు గోల్డ్ మెడల్, సబ్ జూనియర్ గ్రీన్ బెల్ట్ సి విభాగంలో బుంగ అశ్విన్ గోల్డ్ మోడల్ సాధించినట్లు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను స్కూల్ అధినేత కె.ముల్లారావు, గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు, ప్రిన్సిపల్ ప్రమోద్ లాల్, తదితరులు అభినందించారు.

రైల్వేలైన్ నిర్మాణ పనులపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ నిర్మాణపు పనులపై కోనసీమ జెఎసి సోమవారం అమలాపురం జెఎసి కార్యాలయంలో ఛైర్మెన్ వి.దివాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిపల్లి గౌతమి నది వద్ద గడ్డర్స్ నిర్మాణపు పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై విజయవాడ సౌత్ సెంట్రల్ కార్యాలయానికి ఫోన్ చేసి కన్వీనర్ బండారు రామ మోహన్‌రావు ఆరా తీశారు. గడ్డర్స్‌కు సంబంధించిన బ్లూప్రింట్ రూపొందిస్తారని తెలిపారు. పేపర్ వర్క్ పూర్తవగానే సంబంధిత నిర్మాణ సంస్థ పనులు ప్రారంభిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇటీవల రూ.50 కోట్లు మంజూరు చేయడమే కాక భూసేకరణకు చొరవ తీసుకున్నందుకు సిఎం వైఎస్.జగన్, సజ్జల రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ మంత్రిప్రగడ వేణుగోపాల్, కరాటం ప్రవీణ్, రంకిరెడ్డి కాశీ, డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి, నంద్యాల నాయుడు, ఎస్.శ్యామ్‌సన్, టి.సుందర రామయ్య, కరాటం సూరి బాబు పాల్గొన్నారు.

ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

ప్రజాశక్తి-రామచంద్రపురం

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రామచంద్రపురంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ స్థానిక పోలీస్‌లతో కలిసి సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి డి.రామకృష్ణ, సిఐ దొరరాజు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శాంతిభద్రతలు పరిరక్షణకు, సామాన్యులు నిర్భయంగా ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రత్యేక బలగాల అవగాహన కోసం కవాతు నిర్వహించినట్టు చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ బాబు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం తహసీల్దార్ డిఎల్ ప్రమద్వర పరిశీలించారు. మడుపల్లి, చింతనలంక, వెలువలపల్లి, అయినవిల్లి గ్రామాల్లో ఆమె పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మరుగుదొడ్ల సదుపాయం, వికలాంగులకు ర్యాంపులు, తదితర సదుపాయాలు సక్రమంగా ఉన్నదీ, లేనిదీ పరిశీలించి రెవెన్యూ అధికారులకు సూచనలిచ్చారు. డిటి పి.అశోక్ ప్రసాద్, విఆర్‌ఒలు రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహశీల్దార్

పేదల ఆరోగ్యమే ధ్యేయం

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పేదలకు సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా భవాని ఛారిటబుల్ ట్రస్టు, వాసవీ శ్రీమల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. వారం రోజులుగా వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. సోమవారం నారాయణపురం వాంబే గృహాల వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దీన్ని ఆదిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. మరో వారం రోజుల పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఈ సేవా కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టిడిపి హయాంలో ప్రజల ఆరోగ్యం కోసం పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రస్తుత జగన్ పాలనలో ఆరోగ్య శ్రీ పథకం అడుగంటిందన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు నిధులను విడుదల చేయకపోవడంతో పేదలకు కనీసం వైద్య పరీక్షలు కూడా చేయడం లేదన్నారు. రాజమండ్రి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ యాళ్ల ప్రదీప్ మాట్లాడుతూ పేదలు నివసించే ప్రాంతాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, బిసి సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, మాజీ కార్పొరేటర్లు కడలి రామకృష్ణ, పితాని లక్ష్మీకుమారి, కోసూరి చండీప్రియ, సింహా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆదిరెడ్డి వాసు తదితరులు

విద్యతోనే దేశం అభివృద్ధి

ప్రజశక్తి -దేవరపల్లి

విద్య తోనే దేశం అభివృద్ధి చెందుతుందని సామాజిక విశ్లేషకులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు సుంకవల్లి సత్తిరాజు అన్నారు. మండలంలోని సంగాయగూడెంలో 60 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను సోమవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సత్తిరాజు మాట్లాడుతూ విద్య ఈ ప్రపంచంలో అత్యుత్తమైన సంపదన్నారు. దీని ద్వారా జ్ఞానం అలవడుతుందని, తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. క్రమ శిక్షణతో విద్యనభ్యసించాలన్నారు. విద్య నేర్చుకున్న వారిలో సంస్కారం లోపిస్తే మూర్ఖులుగా తయారవుతారన్నారు. స్వార్ధ చింతన, అవినీతి, అమానుషత్వ పోకడలు నేడు విపరీతంగా పెరిగిపోయాయని, దాని ఫలితమే విలువల విధ్వంసమని ఆయన తెలిపారు. మాటల్లోనే కాకుండా వాస్తవ జీవితంలోనూ సామాజిక స్పృహ ప్రస్ఫుటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు గంగరాజు, నాగేంద్ర, ఉపాధ్యాయులు లక్ష్మీతులసి, సుధాకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. సుంకవల్లి సత్తిరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులతో సత్తిరాజు

ఎన్‌ఎఫ్‌సియుబి ఎన్నికల్లో ఓటు వేసిన జెసి

రాజమహేంద్రవరం రూరల్ : నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ (ఎన్ఎఎఫ్‌సియుబి) అపెక్స్ బాడీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నాని జెఇ, ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎన్ఎఫ్‌సియుబి అపెక్స్ బాడీలో 386 పట్టణ కో-ఆపరేటివ్ బ్యాంకులు సభ్యత్వం కలిగి ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 46 బ్యాంకుల ప్రతినిధులు ఓటింగ్‌కు హాజరయ్యారన్నారు. గ్రామీణ సహకార బ్యాంకుల డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. పట్టణ సహకార బ్యాంకులు డైరెక్టర్ల పోస్టులు భర్తీ కోసం జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తేజ్ భరత్ తెలియ జేశారు.

ఎన్నికల విధులపై పోలీసులకు శిక్షణ

ప్రజశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం బిహెచ్ఎస్ఆర్ కళాశాలలో కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బందికి సోమవారం ఎన్నికల విధులపై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్‌పి కెసిహెచ్.రామారావు పర్యవేక్షణలో ఈ శిక్షణ నిర్వహించారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఎలా విధులు నిర్వహించాలి అనే అంశంపై వర్క్ షాపు నిర్వహించారు. ఎలక్షన్ కోడ్ వచ్చినప్పటి నుంచి చేయాల్సిన విధులు, చేయకూడని పనులపై అవగాహన కల్పించారు. రాజమాహేంద్రవరం నార్త్ జోన్ డిఎస్‌పి కె.శ్రీనివాసు, దేవరపల్లి సిఐ కె.రామకృష్ణ, ధవళేశ్వరం సిఐ జి.వినయ్‌మోహన్, సిఐ అనుసూరి శ్రీనివాసరావు, దేవరపల్లి ఎస్ఐ కె.శ్రీహరిరావు, గోపాలపురం ఎస్ఐ సతీష్ వర్క్ షాప్‌లో పాల్గొన్న సిబ్బందికి శిక్షణ ఇచ్చారు

శిక్షణకు హాజరైన పోలీసు సిబ్బంది

క్షేత్రస్థాయి పరిశీలనతో విషయ పరిజ్ఞానం పెంపు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

క్షేత్రస్థాయిలో పారిశ్రమల కార్యాకలాపాల పరిశీలనల వల్ల విషయ పరిజ్ఞానం మరింత పెరుగుతుందనిఉండ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వి.విశ్వప్రసాద్ అన్నారు. 9,10 తరగతుల విద్యార్థులను వృత్తి విద్య ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సోమవారం తణుకు పాలిటెక్నిక్ కళశాల పరిశీలనకు వెళ్లారు. ఈ సందర్భంగా కళాశాలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగంలో ల్యాబులను సందర్శించారు. ఇలాంటి పరిశీలనలు విద్యార్థులలో వైజ్ఞానిక నైపుణ్యత పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. ఎన్ఎస్‌యుఎఫ్ లెర్న్ స్కిల్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు విశ్వప్రసాద్ తెలిపారు.

అన్న క్యాంటీన్‌కు 500 రోజులు

ప్రజాశక్తి-అమలాపురం

లోకసభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి తనయుడు హరీష్ మాధుర్ అమలాపురంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సోమవారం నాటికి 500 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహించారు. 500 రోజులుగా స్వచ్ఛందంగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్న టిడిపి అమలాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి మాధుర్‌ను పలువురు అభినందించారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి డిఎంఆర్.శేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కరాటేలో తపస్విరెడ్డికి బంగారు పతకం

ప్రజాశక్తి. - నిడదవోలు

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో నిడదవోలు నారాయణ పాఠశాల ఆరో తరగతి విద్యార్థి కుంచాల తపస్విరెడ్డికి అండర్-14 బ్లాక్ బెల్ట్ విభాగంలో బంగారు పతకం, కుమిటీలో కాంస్య పతకం గెలుచుకున్నాడు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పవర్ కిక్ షోటోఖాన్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఈ పోటీలు జరిగాయి. పతకాలు గెలుచుకున్న తపస్విరెడ్డిని ప్రిన్సిపల్ ఎన్.వేణుగోపాలరావు, రీజినల్ ఇన్‌ఛార్జి సురేష్, అకడమిక్ డీన్ మునీశ్వరరావు, ఎఒ నాగేంద్ర, ఉపాధ్యాయులు అభినందించారు.

సంతాపం తెలుపుతున్న నాయకులు

మృతులకు సంతాపం

ప్రజాశక్తి -గోకవరం

సీతపల్లి వాగులో ప్రమాదవశాత్తూ మునిగి చనిపోయిన బాలుర కుటుంబాలను పలువురు నాయకులు సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. పోస్టుమార్టం అనంతరం ముగ్గురు బాలుర మృతదేహాలను సోమవారం గ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మతులు కాకర వీర వెంకట అర్జున్, లావేటి రమంజ న్, అండిబోయిన దేవిచరణ్‌ల తల్లిదండ్రుల శోకం చూస్తుంటే మనసు తల్లడిల్లి పోయిందన్నారు. అండగా ఉంటారనుకున్న కుమారులు చనిపోవడం బాధాకరమన్నారు.


విజేతలతో స్కూల్ ప్రిన్సిపల్ ఎలిజబెత్ రాణి

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-కాట్రేనికోన

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని బేతని స్కూల్ ప్రిన్సిపల్ ఎలిజిబెత్ రాణి పేర్కొన్నారు. అమలాపురంలో జరిగిన 4వ స్టేట్ కరాటే కాంపిటీషన్‌లో బేతని ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం మెడల్స్ సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. స్కూల్ మేనేజర్ దేసిమణి, సిస్టర్ అరుణ, సర్వేశ్వరరావు, స్కూల్ టీచర్స్ అభినందించారు. బేతని స్కూల్ కరాటే మాస్టర్ రారాజుకు శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్లో విద్యతోపాటు కరాటేలో కూడా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని చెప్పారు.

మొక్కజొన్న, నువ్వుల పంటలు పరిశీలన

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని కొత్తపల్లి, కామరాజుపేట గ్రామాల్లో పండిస్తున్న మొక్కజొన్న, నువ్వులు పంటలను సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు మల్లికార్జునరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాధవరావు రైతులతో మాట్లాడుతూ ఆర్‌బికెల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రబీ-2024లో ఈ-పంట, ఈ-కెవైసీ గడువు ఫిబ్రవరి 15లోగా ముగుస్తుందన్నారు. రైతులందరూ బయోమెట్రిక్ పూరఇత చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల వ్యవసాయ శాఖ అధికారిని రాజరాజేశ్వరి, ఆర్‌బికెల సిబ్బంది పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

అర్జీలకు పరిష్కారం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

అర్జీదారుడు సంతృప్తి పడేలా అర్జీలకు సత్వర పరిష్కారం అందించాలని రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి 26 అర్జీలను స్వీకరించామన్నారు. ఈ సందర్భంగా దినేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే అర్జీల పట్ల జవాబుదారీ తనంకలిగి ఉండాలన్నారు. క్వారీ కాలుష్యం నుంచి కాపాడాలని రాజమహేంద్రవరం సింహాచలం నగర్‌కు బర్రె కొండబాబు ఫిర్యాదు చేశారు. ఈ స్పందనలో మున్సిపల్ అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి, ఎస్ఇ జి.పాండురంగారావు, సిటీ ప్లానర్ జివిఎస్ఎన్.మూర్తి పాల్గొన్నారు.

డిఎస్‌పిని కలిసిన సిఐ

కడియం : రాజమహేంద్రవరం దక్షిణ మండలం డిఎస్‌పి అంబికా ప్రసాద్‌ను కడియం సిఐ బి.తులసీధర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుంచి రాజమహేంద్రవరం వచ్చారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన డిఎస్‌పిని సిఐ కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పాస్ పోర్టు పడిపోయినది

ప్రత్తిపాడు మండల, ప్రత్తిపాడు గ్రామానికి చెందిన పంచదార్ల క్రిష్ణ అనీష్ బాబు సంబంధించిన M5298070number కలిగిన passport రెండురోజుల క్రితం ప్రత్తిపాడు -ధర్మవరం రోడ్డు మార్గం లో పడిపోయింది ఎవరికైనా దొరికినచో 9014715058 అనే నెంబర్ కి ఫోన్ చెయ్యగలరు

పడి పోయినది

పెద్దాపురం మండలం దివిలి గ్రామానికి చెందిన బోనగిరి శ్రీరాములు S/O నూకరాజు తెలియ జేయునది ఏమనగా నాకు సంబంధించిన పార్మాసిస్ట్ కౌన్సిల్ పాస్ పుస్తకం ది:3-2-2024 న జిరాక్స్ నిమిత్తం తీసుకుని పెద్దాపురం మెయిన్ రోడ్లో వెళుతుండగా పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు.
బోనగిరి శ్రీరాములు S/O నూకరాజు
దివిలి,పెద్దాపురం మండలం.
సెల్ నెం.9652 267361

దస్తావేజులు పోయినవి

ది 12-02-2024న తిపర్తి శ్రీనివాస్ తండ్రి త్రిమూర్తులు ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి పంచాయతీ గ్రామ వాసిని. నేను నా దస్తావేజ్ నెం.277/83 గల సర్వే నెంబర్.92 గల దస్తావేజ్ ను జిరాక్స్ తీయు నిమిత్తం, ఇంటి నుండి బైక్ పై ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఒరిజినల్ దస్తావేజ్ పడిపోయినది. వెంటనే నా దస్తావేజ్ కోసం వేతకగా దొరకలేదు. నా దస్తావేజ్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు.
తిపర్తి శ్రీనివాస్, తండ్రి త్రిమూర్తులు,
ఐ.పోలవరం మండలం, టి.కొత్తపల్లి గ్రామం,
డా.బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.8897768603.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P.No.170/2022

Between:
Maddala Kishore Kumar,
Yedida Kumari
Maddala Kiran Kumar ...Petitioners
And
Gonthina Veera Venkata Ramana and others ...Respondents
R4. Are Raghava Reddy Son of Subba Rama Reddy, Hindu, Aged 50 Yrs, Owner of AP 39 TJ 1599, D.No.35-14-14, Mangalavarapu Peta, Rajamahendravaram.
...4th Respondent

పై నంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంటు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.19-2-2024** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **S.FATHIMA BATHUL**
13-2-2024 అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
CRL.M.P.No.549/2023

Between:
1.State Bank of India, Stressed Assets Management
2.State Bank of India, SME Branch, Kakinada. ...Petitioners
And
HDFC Bank Ltd and Others ...Respondents
R20. M/s.Hari Priya Traders (Partners: Mr.Manukonda Sathi Reddy and Mrs.Manukonda Padmavathi) Having its Address at D.No.16-11, Main Road, Biccavolu.
R21. M/s.G.R.T.ware House (Partners: Manukonda Padmavathi) and Mr.Manukonda Sathi Reddy) Having its Address at D.No.3-1/3/1, Canal Road, Biccavolu Village & Mandal. ...20 & 21 Respondent

పై నంబరు పిటీషన్‌లో 20, 21 రెస్పాండెంట్లు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.16-2-2024** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **మద్దూరి సాయి భాస్కర్‌శంకర్**
11-2-2024 అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 74/2023 ఓ.యస్. నెం. 148/2009

మధ్యలో
పఠాన్ అల్లావుద్దీన్ ఖాన్ మరి యిద్దరు ... పిటీషనర్లు / వాదులు
ఎదిరి
(R.24) వాసిరెడ్డి ఏసుదాస్, S/o వెంకట్రాయుడు, హిందూ, బిజినెస్, డోర్ నెం. 70-4-18, రమణయ్య స్ట్రీట్, కాకినాడ టౌన్ అండ్ మండలం, & DMC East Godavari Dist. ... రెస్పాండెంట్లు

పై నెంబరు వ్యాజ్యములో మిమ్ము ప్రతివాదులుగా చేర్చుటకు గాను వేసిన పై పిటీషన్ నందు శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసు హాజరు నిమిత్తం ది. 14-2-2024నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాతేది ది.14-2-2024 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై సంజాయిషీ తెలుపుకొన వలెను. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(ఆదేశానుసారంగా)

ఇట్లు
బూదరాజు శశికిరణ్,
న్యాయవాది,
కొత్తపేట, చీరాల- 523151.
బాపట్లజిల్లా, ఎ.పి.,
సెల్ : 92474 66776.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : PEDDAPURAM
I.P. 03/2024

Between:
GIDIYALA SURIBABU . . . Petitioner
Vs.
1. SUNKARA ARJUNARAO
2. THOTA SUBBARAO . . . Respondents

PUBLICATION FILED BY THE PETITIONERS

IT IS to be informed to the Public at Large that the petitioner herein filed the above referred Inslovency Petition against 1st respondent i.r., "Sunkara Arjunarao, referred insolvency petition against 1st respondent I.e., S/o.Ramulu, aged 60 years, Business, Apparaopeta, D.No.3-185, Apparaopeta, Katravulapalli village, Jaggampeta mandal "to declare him as Insolvent and also to cancel the registered Sale deed dated 17-04-2023 bearing Document No.1786/2023 of S.R.O., Jaggampeta executed by 1 respondent infavour of 2nd respondent Thota Subbarao, S/o.Venkatarao, aged 52years, Business, D.No.3-155/2, Ramalayam street, Katravulapalli, Jaggampeta Mandal'.

The above referred Insolvency Petition stands posted to 22-02-2024 for the appearance of respondents. Hence those who are having objections on the above reliefs, have to at 10-30 A.M. on appear before Hon'ble SENIOR CIVIL JUDGE'S COURT, PEDDAPURAM 22-02-2024 to submit their objections.

DARA SRINIVAS,
Advocate, Jaggampeta.
Mobile No.9848222455

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : PEDDAPURAM
I.P.05/2023

Between:
1.BONDA RAMAMURTHY,
2.BONDA KASI VISWESWARARAO . . . Petitioners
Vs.
1. RAYI SATYA DURGA PRASAD,
2. REDDY NOOKARAJU,
3. ALLADA SRI JYOTHI . . . Respondents

PUBLICATION FILED BY THE PETITIONERS

IT IS to be informed to the Public at Large that the petitioner herein filed the above referred insolvency petition against 1st respondent i.e., Rayi Satya Durga Prasad, S/o.Surya Prakasarab, aged 47years, Business, D.No.10-234, Padmanabha Nagar, Jaggampeta, Jaggampeta Mandal, Peddapuram Junior Civil Judge Limits to declare him as Insolvent and also to cancel the registered Sale deed dated 08-06-2023 bearing Document No.2743/2023 of S.R.O., Jaggampeta executed by 1st respondent infavour of 2nd and 3rd respondents "Reddy Nookaraju, S/o.Anjaneyulu, aged 30years, Business, D.No.3-152 Kandregula, Jaggampeta Mandal and Allada Sri Jyothi, W/o.Rambabu, aged 28years, House wife, D.No.9-51, Uppada village, Kothapalli mandal.

The above referred Insolvency Petition stands posted to 22-02-2024 for the appearance of respondents. Hence those who are having objections on the above reliefs, have to at 10-30 A.M. on appear before Hon'ble SENIOR CIVIL JUDGE'S COURT, PEDDAPURAM 22-02-2024 to submit their objections.

DARA SRINIVAS,
Advocate, Jaggampeta.
Mobile No.9848222455

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: PEDDAPURAM
I.P. 04/2024

Between:
SUNKARA RAMBABU ...Petitioner
Vs.
1. VENGALADASU MANGATAYARU,
2. VENGALADASU SURYA VEERAKUMAR,
3. KAVADAM SOUNDARYA. ...Respondents

PUBLICATION FILED BY THE PETITIONER

IT IS to be informed to the Public at Large that the petitioner herein filed the above referred insolvency petition against 1 respondent i.e., "Vengaladasu Mangatayaru, D.No.2-148, Talluru village in W/o.Gangaraju, aged 67years, House wife Gandepalli mandal" to declare her as Insolvent and also to cancel the registered Sale deed dated 07-09-2023(Document No.4126/2023 of S.R.O., Jaggampeta executed by 1st and 2nd respondent. i.e., "Vengaladasu Surya Veera Kumar, S/o.Gangaraju, aged 38years, Business, D.No.2-148, Talluru village in Gandepalli Mandal" Infavour of 3d respondent Kavadam Soundarya, W/o.Markonda Sandeepkumar, aged 30years, House wife, D.No.7- The above referred 792, Sriram Nagar, Jaggampeta village, Jaggampeta mandal." Insolvency Petition stands posted to 22-02-2024 for the appearance of respondents. appear before Hence those who are having objections on the above reliefs, have to Hon'ble SENIOR CIVIL JUDGE'S COURT, PEDDAPURAM at 10-30 A.M. on 22-02-2024 to submit their objections.

DARA SRINIVAS,
Advocate, Jaggampeta.
Mobile No.9848222455